

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

## కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవడం ఖాయం

### మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతవడం ఖాయమని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం గండి రాము నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడారు. 2018 ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంచంద్రు నాయక్ అడ్రస్ లేకుండా పోయిండని, కార్యకర్తలను పట్టించుకోలేదని, మళ్లీ ఐదేళ్లకు ఎన్నికలు వచ్చినప్పుడే కనబడుతున్నాడని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ముగ్గురు గొడవ పడుతున్నారని, వారి మాటలను ప్రజలు నమ్మి మోస పోవద్దన్నారు. ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌పై పోటీ చేసే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. నియోజకవర్గంలో వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రెడ్యానాయక్ నాలుగు సార్లు గెలిచి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించినట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు బోరగళ్ల శరత్ బాబు, బాసిక అశోక్, పీఏసీఎస్ మాజీ వైస్‌చైర్మన్ గండి రాము, నాయకులు కందుల మధు, సుర మధు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అభివృద్ధి, పథకాలను చూసి ఓటు వేయాలి

డోర్నకల్, నవంబర్ 4: అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ లాలూ మియా అన్నారు. శనివారం తోడేళ్ల గూడెంలో మ్యానిఫెస్టోలతో ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంట్, రైతుబీమా, రైతుబంధు పథకాలు అమలు చేస్తూ, రుణమాఫీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రెడ్యా నాయక్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మన్నెగూడెం పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మథరావు, ఉప సర్పంచ్ యలమద్ది పవన్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీను, తాళ్లూరి సతీశ్, నాగేశ్వరరావు, రవి, మాధవ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు



ప్రయాణికుల బ్యాగును తనిఖీ చేస్తున్న సీఐ ఉపేందర్‌రావు

డోర్నకల్, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో సివిల్, ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులు శనివారం తనిఖీలు చేపట్టారు. రైల్వే ఫ్లాట్ ఫామ్స్‌తోపాటు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలోని మూడు వైన్ షాపుల్లో సీఐ ఉపేందర్‌రావు తనిఖీలు చేపట్టారు. వారి వెంట సివిల్, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌కే అన్ని వర్గాల ప్రజల మద్దతు

- సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవడం ఖాయమంటున్న ప్రజలు
- గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ
- మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరిస్తున్న నాయకులు, కార్యకర్తలు
- కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన
- ఇంటింటా ఎన్నికల ప్రచారం



నర్సింహులపేట: జగ్యాతండాలో పొలాల వద్ద కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి, నవంబర్ 4: రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అన్నివర్గాల ప్రజలు అండగా ఉండాలని, మాయమాటలు నమ్మితే రాబంధుల చేతుల్లో పడుతారని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ విజయం కోరుతూ ఎలుకచెట్టుతండా జీపీ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక పథకాలు అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మరో సారి ఆదరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటు ఇస్తామంటూ రేవంత్‌రెడ్డి అనడం దుర్మార్గమన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాలు ప్రజలకు అండగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ అమిరిబాయి, పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ రమేశ్, భాస్కర్, సర్వన్, వీరన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు భూక్యా మల్చూర్, బాలూనాయక్, భిక్షం, వెంకన్న, శ్రీను, ప్రవీణ్, కుమార్, మోహన్, శంకర్, రెడ్డి, రంగ్యా, రవీందర్, అనిల్, సుమన్ పాల్గొన్నారు. కురవి, సీరోలు మండలాల్లోని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం కొనసాగుతున్నది. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది.

### పెద్దనాగారం స్టేజీ జీపీలో విస్తృత ప్రచారం

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీ పరిధి జగ్యాతండాలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లిపురం రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేస్తున్న కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రి చేసేందుకు ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. కార్యక్రమంలో పుల్లయ్య, దామోదర్ రెడ్డి, ఎల్లయ్య, లింగ్యానాయక్, వెంకన్న, రాములు, భాస్కర్, జగ్గు, జైపాల్, విజయ్, బాలాజీ, సోషల్ మీడియా వారియర్ రవిబాబు పాల్గొన్నారు.

### ఉగ్గంపల్లిలో ముమ్మర ప్రచారం

చిన్నగూడూరు: డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మరోసారి గెలిపించాలని పార్టీ నాయకులు శనివారం ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ప్రచారం ముమ్మరం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, సీనియర్ నాయకుడు కొమిరెల్లి మాట్లాడారు. అభివృద్ధి ప్రదాత రెడ్యానాయక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందంజలో నిలిపారన్నారు. తెలంగాణ ఏర్పాటైన అనతి కాలంలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మల్లేశ్, యాకి, అంబరీష, శ్రీను, మురళి, నవీన్, గంగరాజు, మల్లయ్య పాల్గొన్నారు.



కురవి: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



చిన్నగూడూరు: ఉగ్గంపల్లిలో మ్యానిఫెస్టో పత్రాలతో ప్రచారం చేస్తున్న నాయకులు

## హెచ్‌ఎం కిషన్‌నాయక్ సేవలు మరువలేనివి

### నోడల్ ఆఫీసర్ లచ్చిరాం, సర్పంచ్ గంగాధర్‌రెడ్డి

కురవి(సీరోలు), నవంబర్ 4: సీరోలు మండలం కొత్తూరు(సీ) ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి హెచ్‌ఎం గుగులోత్ కిషన్‌నాయక్ చేసిన సేవలు మరువలేనివని మండల నోడల్ అధికారి ఇస్లావత్ లచ్చిరాంనాయక్ అన్నారు. బదిలీపై వెళ్తున్న కిషన్ నాయక్‌కు శనివారం పాఠశాలలో ఆత్మీయ సన్మానసభ ఏర్పాటు చేశారు. సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డితో కలిసి నోడల్ అధికారి కిషన్‌నాయక్‌కు మెమెంటో అందించి, శాలువాతో సన్మానించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్‌కే అమితాబచ్చన్ అధ్యక్షతన నిర్వహించి ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కిషన్‌నాయక్ విద్యార్థుల విద్యాభివృద్ధికి అనేక సహాయ సహకారాలు అందించారన్నారు. పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలువడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు కిషన్‌నాయక్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం హెచ్‌ఎంను గ్రామపెద్దలు అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శంకర్, ఎస్ఎంసీ చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు డీ శ్రీలక్ష్మి, బాలాజీ, చలం, సుగుణాకర్, రవి కుమార్, శ్రీను, భద్రు, దస్తగిరి, అంగన్‌వాడీ టీచర్ శ్రీవాణి, ఏఎన్‌ఎం జ్యోతి, ఆశ వర్కర్ శైలజ, గ్రామపెద్దలు యాకూబ్, వీరన్న, కృష్ణ, సుప్రియ, పూర్ణ, మహేశ్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎం కిషన్‌నాయక్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## 10 లీటర్ల గుడుంబా స్వాధీనం

### ఇద్దరిపై కేసు నమోదు

డోర్నకల్, నవంబర్ 4: మండలంలోని ఫకీరా తండాలో 10 లీటర్ల గుడుంబాను డోర్నకల్ పోలీసులు శనివారం స్వాధీం చేసుకున్నారు. సీఐ ఉపేందర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఫకీరా తండాలో బాలు, శంకర్ గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారని అందిన సమాచారం మేరకు దాడి చేశామన్నారు. వారి వద్ద నుంచి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 90 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసి, బాలు, శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## లింగానాయక్‌కు డాక్టరేట్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న లింగానాయక్

మరిపెడ, నవంబర్ 4: మండలంలోని బావోజీ గూడెం వెంకురాం తండాకు చెందిన గుగులోత్ లింగానాయక్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి శనివారం డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించి 83వ స్నాతకోత్సవంలో 'కంప్యారటివ్ స్టడీ ఆఫ్ భగవద్గీత, బంజరా భగవద్గీత' అంశంపై వీ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధక గ్రంథానికి గౌరవ డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డీ రవీందర్, అమెరికాకు చెందిన అడోబ్ కంపెనీ సీఈవో పద్మశ్రీ అవార్డు గ్రహీత శంతను నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.